జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 22 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 6

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ



### పాలేరు రిజర్వాయర్

# హాంఫట్ !



**కూసుమంచి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**
పాలేరు రిజర్వాయర్ బ్యాక్ వాటర్ ప్రాంతం క్రమక్రమంగా కుదించుకుపోతుంది. ఏటా రిజర్వాయర్ చుట్టూ ఉన్న రైతులు రిజర్వాయర్ భూమిని మాగానులుగా మార్చుతున్నారు. దీంతో దాని విస్తీర్ణం క్రమంగా తగ్గుతూ వస్తోంది. అవకాశం ఉన్నచోటల్లా రైతులు రిజర్వాయర్ భూమిని తమ భూముల్లో కలుపుకుపోతున్నారు. కొందరైతే ఏకంగా పట్టాలే పొందినట్లు సమాచారం. మండలంలోని పాలేరు రిజర్వాయర్ జిల్లాకే వరప్రదాయినిగా మారింది. ఈ రిజర్వాయర్

మిగతా 2 లో..

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు

## పకడ్బందీ ఏర్పాట్లు

–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి
–నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్లు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ,

మిగతా 2 లో..

### శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థిని

## ఆత్మహత్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ఖమ్మం పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న డీ. యోగ నందిని (17) శుక్రవారం ఉదయం కాలేజీ హాస్టల్ గదిలో ఉరివేసుకొని బలవన్మరణం చెందింది. దయం 6.30 గంటల సమయంలో ఈ విషయం గమనించిన తోటి విద్యార్థులు హాస్టల్ సిబ్బందికి

మిగతా 2 లో..

### లక్ష్యంతో చదవండి విజయం

## మీ బానిస అవుతుంది

–సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి –2వేలపరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

**సత్తుపల్లి ఫిబ్రవరి21ప్రజా జ్యోతి.**
రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు లక్ష్యంతో, ఇష్టంగా చదివితే విజయం మీ బానిస అవుతుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం కే పీ ఆర్ గౌతమ్ స్కూల్, 10వ తరగతి విద్యార్థులకు సత్తుపల్లి విద్యా భారతి కళాశాల వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం, వేంసూర్ మండలం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సుమారు 2వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆమె విశిష్ట అతిథిగా హాజరైనారు. విద్యార్థులకు 2వేల పరీక్ష ప్యాడ్లనుపంపిణీ,

మిగతా 2 లో..



# పాలేరు రిజర్వాయర్ హాంఫట్ !

**(మొదటిపేజీ తరువాయి)**

ద్వారానే జిల్లాకు సాగునీరు,తాగునీరు సరఫరా అవుతుంది. మత్స్యకారులకు కూడా ఆధారమైంది. 6 వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ రిజర్వాయర్ కొన్నేళ్లుగా అక్రమణాలకు గురవుతుండగా ఏటేటా విస్తీర్ణం తగ్గిపోతుంది.

**మాగాణులుగా మారుతున్న రిజర్వాయర్...**

పాలేరు రిజర్వాయర్ ఇటు కూసుమంచి మండలం తో పాటు సూర్యాపేట జిల్లా మోతే మండలం వరకు విస్తరించి ఉంది. ఈ రిజర్వాయర్ ముఖ భాగం కూసుమంచి, మోతే మండలాల్లోని సుమారు 15 గ్రామాల వరకు విస్తరించి ఉంది. దీంతో ఆయా గ్రామాలకు చెందిన రైతులకు రిజర్వాయర్ లోతట్టులో భూములు ఉన్నాయి. వారు తమ భూములను సాగు చేసుకుంటూనే రిజర్వాయర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని కలుపుకుని మాగాణులుగా మార్చి తమ వ్యవసాయ భూముల్లో కలుపుకుంటున్నారు. రిజర్వాయర్ నిండినా వారు ఆక్రమించిన భూములు మునగకుండా ఎత్తుగా కట్టలు మడులుగా మార్చుతున్నారు. సంబంధిత అధికారులు గుర్తించలేకపోవడం, గుర్తించిన కఠిన చర్యలు తీసుకోకపోవడంతో రైతులు తమ పనిని మానడం లేదు. ఇప్పటివరకు రిజర్వాయర్ భూమిని వందలాది ఎకరాల్లో రైతులు ఆక్రమించి వ్యవసాయ భూములుగా మార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. అందరూ రైతులు ఆక్రమించిన భూమికి ఏకంగా పట్టాలు పొందినట్లు సమాచారం. ఎన్ఎస్పి, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపంతో రెవెన్యూ అధికారులు భూములకు పట్టాలు ఇస్తుండటంతో ఎన్ఎస్పి అధికారులు ఏం చేయలేని పరిస్థితి నెలకొంటుంది. ఈ చెరువుల ఆక్రమణలపై రెవిన్యూ, ఎన్ఎస్పి అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు

**(మొదటిపేజీ తరువాయి)**

పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.




వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

ఈ వీడియో సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ-పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలన్నారు. ప్రతి మండలంలో యూరియా స్టాక్ ను రైతులకు అందుబాటులో పెట్టామని, ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎడ్ల బంజార గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు, వస్తున్న దిగుబడి, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ వివరాలు అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఆయిల్ పామ్, ఇతర హార్టికల్చర్ పంటలతో రైతులకు వచ్చే అదనపు లాభాలను రైతులకు వివరించారు. అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం అందిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను పరిశీలించారు. సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడంలో గల లాభాలను అదనపు కలెక్టర్



బాలికలకు వివరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థిని

# ఆత్మహత్య

తెలియజేశారు. వెంటనే ఆమెను పట్టణ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటనపై విద్యార్థి సంఘాలు హాస్పిటల్ వద్ద ఆందోళనకు దిగాయి. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# లక్ష్యంతో చదవండి విజయం మీ బానిస అవుతుంది

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రతి ఒక్కరికి స్వీట్ తినిపించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష దగ్గర పడుతున్న సమయాల్లో టెన్షన్ కుగురి కావద్దని, కష్టపడి చదివితే విజయం మీ ముంగుట ఉంటుందని,విద్యార్థులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. 10వ తరగతి తర్వాత విద్యార్థులు ఏం చేయాలనేది మీ భవిష్యత్తుపై ఆధారపడుతుందని అన్నారు. మంచిని గ్రహించే చెడుని వదిలివేస్తే భవిష్యత్తు వెలుగులతో ఉంటుందని, సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయిలో ఉన్నానని ఆమె గతాన్ని గుర్తు చేశారు. మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,విద్యా భారతి కాలేజ్ చైర్మన్ లింగారెడ్డి,కే పి ఆర్ స్కూల్ కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి,గాదె చెన్నారావు,పద్మజ్యోతికంటే నాగలక్ష్మి,ఉడతనేని అప్పారావు,కమల్ పాషా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా పొట్టు ట్రాక్టర్ బోల్తా

కూసుమంచి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి

కూసుమంచి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో శుక్రవారం తెల్లవారుజామున ఖమ్మం వైపు పొట్టు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోగా.. సూర్యాపేట నుంచి ఖమ్మం వైపు వెళ్లి రహదారిపై వన్ వేలో వాహనాలను దారి మళ్లించారు. ప్రమాద సమయంలో రోడ్డుపై ఎక్కువగా వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు సమాచారం. ట్రాక్టర్ బోల్తా పడిన సమాచారం తెలియగానే పోలీసులు వెంటనే స్పందించి అక్కడికి చేరుకొని ట్రాక్టర్ ని తొలగించే చర్యలు చేపట్టారు. జెసిబి తెప్పించి ప్రమాద స్థలం నుంచి బయటకు తీయించారు. రోడ్డుపై చిందరవందరంగా పడిన పొట్టును తొలగించారు. సకాలంలో స్పందించి ట్రాఫిక్ ను క్లియర్ చేసిన కానిస్టేబుల్ కిషోర్ ని పలువురు అభినందించారు.



# చల్లా నాగులు ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డికి ఘన స్వాగతం...

తల్లాడ, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్):

ఈనెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నలగొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం పర్యటన లో తల్లాడ బిజెపి మండల అధ్యక్షుడు చల్ల నాగులు ఆధ్వర్యంలో పొంగులేటి సుధాకర్ రెడ్డి కి భారీ సంఖ్యలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రైతులు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల తో సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసి సమస్యలు పరిష్కరిస్తానని



తెలిపారు. అదేవిధంగా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా తల్లాడ మండల పార్టీ అధ్యక్షుడు కార్యకర్తలతో కృషి చేయాలని ఆయన వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గం కన్వీనర్ నున్న రవి, వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి నాయకులు బాలాజీ నాయక్, రాయల రమేష్, గోలమందలు నరేష్, నున్నపనేని శారద, ఆపత్తి వెంకట రామారావు,సంగీతం సాయి చందు, మల్లెడు, వెంకటేశ్వర్లు చల్లా నరసింహారావు, చౌడ నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, కామేపల్లి వీరయ్య, వీరేందర్, వేము అశోక్, ఉదయగిరి రామారావు, వేమిరెడ్డి, బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే గంగుల తమ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి కాశీ విశ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు తమ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి కాశీ విశ్వనాథ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.మహా కుంభమేళ సందర్భంగా వారు ప్రయాగరాజ్ (అలహాబాద్)వద్ద త్రివేణి సంగమంలో గురువారం పుణ్య స్నానాలాచరించి దేశ ఆధ్యాత్మిక రాజధాని, మోక్షానికి పుట్టినిల్లు, హిందువులకు పరమ పవిత్రమైన పురాతన కాశీ పట్టణానికి (వారణాసి,బనారస్) చేరుకున్నారు.కాశీ విశ్వనాథ స్వామి వారిని శుక్రవారం ఉదయం వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిర,వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు వెంకటేశ్వర్లు -ఉమా మహేశ్వరి, గుండాల కృష్ణ (ఆర్జేసీ) -కవిత, గంగుల శారద,గంగుల గీతాదేవి,గంగుల సునీత, గంగుల కమలాకర్ -రజిత,శీలం సత్యనారాయణ-లక్ష్మీ, డాక్టర్ జే.ఏన్.వెంకట్-సునీత,పారా నాగేశ్వర్ రావు -సులోచనారాణి, మహంకాళి భుజంగ రాజశేఖర్ -దేవీ స్వరూపారాణి,చీపిరిశెట్టి శంకర్-అరుణలతలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే, సంగిశెట్టి పద్మ, మరికల్ పోత సుధీర్ కుమార్,బోరిగం విజయ్,వద్దిరాజు శ్రీనివాస్, వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు శివ ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, తోట పుష్పలత, మామిడి స్వర్ణలత,గంగుల శ్రేయా, గంగుల జాహ్నవి,గంగుల హరిహరన్ సాయి తదితరులు కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్నారు.వీరంతా విశ్వనాథుడికి ప్రత్యేక చేసి,వేద పండితుల ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం పవిత్ర గంగానదిలో పడవపై కొద్దిసేపు విహరించారు.



కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలి: ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగులతెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని,రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తమ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి కాశీ విశ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు,జనహృదయ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, తిరిగి అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ విశ్వనాథ స్వామిని ప్రార్థించారు.

# రుణం తీర్చుకోలేనిది.. ఎల్ఆర్ఎస్ పై హర్షం

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి**
**సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు**
**సబ్సిడీ గడువు ఆరు నెలలు పొడిగించాలి**
**వత్సవాయి రవి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో సి. యం, రెవిన్యూ మంత్రిల చిత్ర పటాలకు పాలాభిషేకం. ఎల్ ఆర్ ఎస్ ను ( ల్యాండ్ రెగ్యులేషన్ పథకం ) ప్రకటించటం హర్షనీయం అని, ప్రభుత్వం ఋణం ఎలా తీర్చుకోవాలలో తెలియటం లేదని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి కొనియాడారు. గురువారం నగరంలోని శ్రీ బాలాజీ స్టేట్ ఆధ్వర్యంలో ఎల్ ఆర్ ఎస్ ప్రకటించడంపై ధన్యవాదాలు తెలుపుతూ సభ నిర్వహించారు . సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అకుంఠిత దీక్షతో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుందన్నారు. అంతేకాకుండా 25% సబ్సిడీని ప్రకటించటం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు,ఏజెంట్ మిత్రులకు వరంగా మారిందన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం కోసం గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ప్రజలు రియల్, ఎస్టేట్ వ్యాపారులు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం విధానం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యారని తన ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితంగా దాదాపు నాలుగున్నర సంవత్సరాల వ్యాపార కాలం వృధా ప్రయాసగా మారిందని వాపొయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే ఎల్ఆర్ఎస్ సమస్యను పరిష్కరించిందని తెలియజేశారు. 25 శాతం సబ్సిడీ ప్రభుత్వం ప్రకటించటం హర్షించదగ్గ అంశమని కానీ ఇలా సబ్సిడీ ప్రకటిస్తారని మీము ఊహించలేదని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. సబ్సిడీ గడువు కాలం మార్చి 31 వరకు ఇవ్వటం తమకే కలిసొచ్చే అంశం అయినప్పటికీ ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఇక ప్రారంభించాల్సి ఉంటుంది. ప్లాట్లు కొన్నవారికి రిజిస్ట్రేషన్ కు గడువు కాలం పడుతుంది కాబట్టి సబ్సిడీ సమయాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఊపొందుకొని ప్రభుత్వానికి రెవెన్యూ పెరిగిద్దని ఆశించారు. ఇంతటి బృహొత్తర



కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు,మంత్రివర్గ ఉప సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు ఆఫీస్ ఇంచార్జ్ పోగుల రవికుమార్ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్లు షేక్ తాజుద్దీన్,కాసాని శ్రీశైలం, గాలి నారాయణ,తోట వెంకటేశ్వర్లు, ,బాబురావు,జానీ భాష,వసీం, కళ్యాణ్ చౌదరి, సాయి కిరణ్, శ్రీకృష్ణ,ప్రశాంత్, శ్రీనివాసరావు,మల్లికార్జున్, పిఎన్ఆర్ ఏఎన్ఆర్,రవి కుమార్,కృష్ణ చౌదరి, రజినీకాంత్ చంద్రన్న గౌడ్ ఉపేందర్, సుమన్, అలవాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## టాలెంట్ టెస్ట్ లో సత్తాచాటిన ఎన్టీఆర్ నగర్ పాఠశాల.



**సత్తుపల్లి ఫిబ్రవరి21 ప్రజా జ్యోతి.**

సత్తుపల్లి మండల స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్ట్ మరియు క్విజ్ పోటీల్లో ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విజయదుందుబి మ్రోగించింది. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి బహుమతి సాధించడంతో విద్యార్థుల్లో ఉత్సాహం రెట్టింపైంది.సత్తుపల్లి మండలంలో 60 కి పైగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతో పోటీపడి 4 బహుమతులతో పాటు, 4వేల రూపాయల క్యాష్ అవార్డ్ కూడా గెలుచుకుని మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని యనమల కార్తీక,హేమచందు,గణేష్ మూర్తి ల టీం క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించగా టాలెంట్ టెస్ట్ లో 4వ తరగతి విద్యార్థి గణేష్ మూర్తి ప్రథమ స్థానం,సుమంత్ తృతీయ స్థానం సాధించారు. 5వ తరగతికి చెందిన ఎస్.కె. నిహాల్ ద్వితీయ స్థానం సాధించాడు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన చిన్నారుల్ని ఎం.ఈ.ఓ నక్కా రాజేశ్వరావు,కాంప్లెక్స్ చైర్మన్ శైలకుమారి , మరియు పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు లాల్ అహ్మద్, శేషుకుమార్, నర్సింహారావు, వెంకటేష్, విజయ తల్లిదండ్రులు అభినందించారు

## జిల్లా సహాయ కార్మిక కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

శుక్రవారం ఖమ్మం జిల్లా సహాయ కార్మిక కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని పలు రకాల పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కార్మికులకు ఏదైనా అపాయం జరిగితే లేబర్ ఇన్సూరెన్స్, లేబర్ కార్డులు పై సరైన అవగాహన లేక ఇబ్బందులకు గురవుతున్నారు.కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ మరియు లేబర్ కార్డులు గురించి చాలా మందికి అవగాహన లేదు.కావున అట్టి కార్మికులకు సరైన అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి ఒక్కరికీ లేబర్ ఇన్సూరెన్స్ మరియు లేబర్ కార్డులు ఇప్పించగలరని ఖమ్మం జిల్లా సహాయ కార్మిక కమిషనర్ గారికి వినతి పత్రం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి, కొక్కు.రాజు,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదారంలో పేకాట స్థావరాలపై దాడి

**కారేపల్లి, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోని మాదారంలో శుక్రవారం పేకాట ఆడుతున్నారని సమాచారం తెలుసుకున్న కారేపల్లి పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకొని ఏడు సెల్ ఫోన్లు , కొంత నగదు,ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశామనీ ఎస్ఐ ఎన్. రాజారామ్ తెలిపారు .కావేరి ఎంకన్న,చిలక అప్పారావు,మూతి రాంబాబు,మూతి నాగేశ్వరరావు,తిరుమలగిరి ప్రసాద్,ఎల్లబోయిన నాగేశ్వరరావు, కోయల ఉమా మహేష్ లను, అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు.



# 25న మహాశివరాత్రి కల్యాణ మహోత్సవాలు ప్రారంభం

### ఆలయ చైర్మన్. రేలా ప్రదీప్ రెడ్డి



**కూసుమంచి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**

శ్రీ రామలింగేశ్వర స్వామి(శ్రీశ్రీశ్రీ గణపేశ్వరాలయం )ఆలయంలో ఈనెల 25 నుండి మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు ప్రారంభించనున్నట్లు ఆలయ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి కళ్యాణం మహోత్సవాల సందర్భంగా 3 రోజులపాటు అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలతో పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయం పుర వీధిగుండా చలువ పందిళ్ళను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే తాత్కాలిక విద్యుత్ దీపాలంకరణలతోపాటు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా చల్లని మజ్జిగ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఈ సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ చైర్మన్ రేల ప్రదీప్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ఆలయ ఈవో కాముని శ్రీకాంత్ పేర్కొన్నారు.

# అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స చేసి వృద్ధురాలను కాబడిన హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ , డి ఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన బేతల సుమిత్ర వయసు 64 సంవత్సరాలు . 2/7/2023 న గుండెకు సంబంధించిన వ్యాధితో క్రిటికల్ పరిస్థితిలో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయింది . అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడమని పేర్కొన్నారు . గుండె వ్యాధుల విషయంలో ఇక నో టెన్షన్ 17 ఏండ్ల పాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుదీర్ఘ అనుభవంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య సదుపాయాలు తో గుండె జబ్బులతో బాధపడేవారు ఇక ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , వైద్యం నిమిత్తం హైదరాబాద్ , చైన్నె , విజయవాడ , బెంగళూరు వంటి ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదని .. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 17 ఏండ్ల పాటు హైదరాబాద్ లోని యశోదా ఆస్పత్రిలో కార్డియాలజిస్ట్ సేవలు అందిస్తూ.. ఎంతో మంది ప్రాణాలు కాపాడుతూ ముందుకెళ్తున్నాను తెలిపారు .గుండె సంబంధిత వ్యాధులను నయం చేసేందుకు అత్యాధుని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని , కరోనరీ యాంజియోగ్రామ్ , యాంజియోప్లాస్టీ వంటి అదునాతన పద్దతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు . కాంప్లెక్స్ యాంజియోప్లాస్టీలో ప్రధానంగా కాల్షియం రాయి వలె ఉన్న చోట ఆర్బిటాల్ ఎతరెక్టమీ , రోటాబ్లేషన్ , ఇంట్రావెస్యూలార్ లిత్రెప్సి వంటి పద్దతులను అవలంభించి కాల్షియం పేరుకుపోయిన చోట చికిత్స చేయడం జరుగుతుందన్నారు . వీటితో పాటు వై జంక్షన్ యాంజియోప్లాస్టి , లెఫ్ట్ మెయిన్ యాంజియోప్లాస్టి వంటివి సైతం అందుబాటులో ఉన్నాయి . పేస్ మేకర్ , ఏఐసిడి ఇంప్లాంట్స్ , సిఆర్టి%-%డి ఇంప్లాంట్స్తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడమే కాకుండా సుదీర్ఘ అనుభవంతో వీటిని చేయడం జరుగుతుందన్నారు . రాబోవు కాలంలో ఇదే విధంగా తమ సేవలు కొనసాగుతాయని అన్నారు . ప్రభుత్వ కల్పించే హెల్త్ రియబర్స్మెంట్తో పాటు హెల్త్ ఇన్సూరెన్సు ద్వారా కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు .




# ఘనంగా భాగం రామ నరసయ్య 29వ వర్ధంతి.

**కారేపల్లి ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కీర్తిశేషులు భాగం రామ నరసయ్య 29 వ వర్ధంతి శుక్రవారం మాదారంలో గుర్రం ఎంకన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ మెంబర్ కొండేపల్లి నాగేశ్వరావు మండల కార్యదర్శి కే నరేంద్రలు ముఖ్యఅతిథిగా హాజరైనారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేయగా ఇక్కడ గెలిచిన బిజెపి ఎంపీలు ఇద్దరు మంత్రులు నోరు మెదపడం లేదని నిధులు తీసుకొని రావడంలో విఫలమయ్యారని తెలంగాణకు రావలసిన ఐటిఐఆర్,బయ్యారం ఉక్కు, పాలమూరుకు జాతీయ హెూదా ఇంకా అనేక రకాల హామీలను అమలు జరపక పోయినా మోడీని ఆకాశానికి ఎత్తుతూ ప్రగల్బాలు పలుకుతున్నారని విమర్శించారు. ట్రంపు స్నేహితుడని చెప్పుకుంటున్న మోడీ మన దేశ పౌరులకు సంకేళ్ళు వేసి సైనిక విమానంలో తీసుకు వస్తుంటే నోరు మెదపలేదని, మన ఎగుమతులపై సుంకాలు తన ఎదురుగానే వేస్తుంటే చేష్టలుడిగిన చందంగా వ్యవహరించారని గత పది సంవత్సరాలుగా తెలంగాణకు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని వారు అన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు,420 హామీలతో రాష్ట్రానికి ఏదో వర్గబెడతామని అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన రెండు లక్షల ఉద్యోగాలు,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు 2500 ఆర్థిక సహాయం ఇంతవరకు అమలు చేయలేదని, రైతు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ వంటివి అనేక షరతులు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేశారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా పోరాడటమే భాగం రామ నరసయ్య కు నిజమైన నివాళి అని తెలిపారు. ఎర్ర జెండా అభివృద్ధిలో భాగం రామ నరసయ్య చేసిన త్యాగం అద్వితీయమని ఈనాటికీ ఆయన చేసిన పనులు ప్రజల కనుల ఎదుట వారి మాటలలో కనిపిస్తున్నాయని కొనియాడారు. ఈ వర్ధంతి సభలో పార్టీ సీనియర్ నాయకులు తుమూజు రామ్మూర్తి, శాఖ కార్యదర్శి పాపినేని నాగేశ్వరరావు సిఐటియు మాదారం డెవలప్మెంట్ నాయకులు జి నరసింహారావు, గుంపెల్లగూడెం శాఖ కార్యదర్శి ఎర్రబెల్లి సతీష్, పార్టీ కార్యకర్తలు పొట్లకాయల రమేష్, జడల నాగేశ్వరరావు, కప్పెర రంగారావు, భాగం వెంకట అప్పారావు, చెరుకూరి వెంకన్న, సర్వయ్య, భాగం రామ నరసయ్య కుమారుడు భాగం రవీందర్, గుర్రం నరసింహారావు, సక్రు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# టీబి రహిత గ్రామ పంచాయతీలుగా మార్చడమే లక్ష్యం

**కల్లూరు ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):**

ఖమ్మం జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.నవ్యకాంత్ సహకారంతో కల్లూరు పీహెచ్సీ పరిధిలో గల కిష్టయ్య బంజార గ్రామ పంచాయతీలో టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించి,టీబీ వ్యాధి లక్షణాలున్న వారి నుంచి కళ్ళే నమూనాలు సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబీ నోడల్ పర్సన్ రామారావు మాట్లాడుతూ కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి పంచాయతీని టీ.బి.ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం టీబీ నిర్మూలన విభాగంలోని టీబీ చికిత్స సూపర్వైజర్ వై.సురేష్,ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్,వైద్య సిబ్బంది సహకారంతో పనిచేస్తున్నామని తెలియజేశారు.అలాగే కిష్టయ్య బంజార గ్రామపంచాయతీని టీబీ ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం కృషి చేస్తున్నామని,అందుకు ప్రజలు టీబీ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండి,టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని,టీబీ రాకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పౌష్టిక ఆహార%శీ% గురించి వివరించారు. టీబీ వ్యాధి అంటరాని వ్యాధి కాదని అంటువ్యాధి మాత్రమేనని, దగ్గినప్పుడు తుమ్మినప్పుడు నో టికి కర్చీఫ్ అడ్డుపెట్టుకోవడం వల్ల టీబీ వ్యాధి పక్కవారికి వ్యాపించదు అని తెలియజేశారు. టీబీ వ్యాధికి సంబంధించిన మందులు,పరీక్షలు పూర్తి ఉచితంగా ప్రభుత్వ%శీ% అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ టీ.వీ సత్యనారాయణ,ఏఎన్ఎం విజయలక్ష్మి,నిర్మల,ఆశా కార్యకర్తలు రాణి,లక్ష్మి, పాల్గొన్నారు.



# విద్యార్థి మృతికి కారణం అయిన శ్రీచైతన్య విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలి

### .ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ ఖమ్మం జిల్లా నాయకులు భూక్యా శివ నాయక్.

**కారేపల్లి, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి:**

శ్రీ చైతన్య విద్యా సంస్థ ల పర్మిషన్ రద్దు చేయాలని విద్యార్థుల ఆత్మహత్యలతో శ్రీ చైతన్య యాజమాన్యం ఆటాడుకుంతుందని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ ఖమ్మం జిల్లా నాయకులు భూక్యా శివనాయక్ అన్నారు.

శుక్రవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ఆయన మాట్లాడుతూ విద్య నేటి తరానికి స్ఫూర్తి అని విద్య ద్వారా జ్ఞానం కలుగుతుందని ఉన్నత ఉద్యోగం కల్పిస్తుందని విద్య ద్వారా పేరు ప్రతిష్టలు ప్రఖ్యాతి సంపాదించుకోవచ్చు అనే ఉద్దేశంతో ఉన్నత చదువులకై శ్రీ చైతన్య కార్పొరేట్ సంస్థలలో అడ్మిషన్ పొందుతున్న విద్యార్థులు నేడు బలిదానాలతో బయటికి వస్తున్నటువంటి పరిస్థితి నేటి సమాజంలో ఉందని అది కార్పొరేట్ శ్రీ చైతన్య నారాయణ సంస్థలకే చెందుతుందని నిన్న విద్యార్థి మృతితో నేటికీ విద్యార్థుల ఆత్మహత్యలు కార్పొరేట్ సంస్థలలో పెరిగిపోతున్నాయే తప్ప తగ్గడం లేదని అన్నారు. శ్రీ చైతన్య లో ఒకవైపు విద్య దోపిడీ జరుగుతుంది మరోవైపు ఆర్థిక దోపిడీ జరుగుతుంది. విద్యార్థుల వత్తిల్లతో విద్యార్థులు మెదళ్లకు చావే మార్గం తప్ప మరొక మార్గం లేదనే ఉద్దేశంతో ఆత్మహత్య చేసుకుంటున్నారు. దీనికి ప్రధాన కారణం శ్రీ చైతన్య యజమానియమే బాధ్యత వహించాలి, తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని ఆశపడుతున్నారు, మంచి ఉద్యోగం వస్తుందని లక్షలు ఫీజులు కడుతున్నారు, రోజు కూలికి పనిచేసే తల్లి తండ్రలు తమ పిల్లల కోసం శ్రమటోడ్చి రూపాయి రూపాయి కూడా పెట్టి పిజులు కడుతున్నారు. కానీ శ్రీ చైతన్య కార్పొరేట్ సంస్థలు విద్యార్థులపై తీసుకొస్తున్న ఒత్తిడి వల్ల ఇంట్లో చెప్పలేక విద్యాసంస్థలకు చెప్పలేక మానసికంగా శారీరకంగా గురవుతూ ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను వెంటనే సీజ్ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను పర్మిషన్ రద్దుచేసి మరణించిన విద్యార్థులకు ఇంటికి ఒక ఉద్యోగం 10 లక్షలు ఎక్స్ గ్రెసియ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాంఅనిఅన్నారు.



# వర్గీకరణకు అడ్డుపడేది మంద కృష్ణమాదిగే

## జాతినీ, అంబేద్కర్ వాదాన్ని మనువాదులకు తాకట్టుపెట్టే కుట్ర వర్గీకరణ చేసి చరిత్రలో నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగజాతి గత 30 ఏళ్లుగా నిరంతర పోరాటాలతో ఉద్యమం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే వర్గీకరణ పైన మాదిగలో తీవ్రమైనటువంటి అసహనం, అనుమానం వ్యక్తమవుతుంది. మాదిగలు చాలా నైరాశ్యంలో ఉన్నారు. దీనికి కారణం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగే. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ప్రారంభం ఆయనే, నేడు అడ్డుపడేది ఆయనే అని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విడమర్తి రవి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని ప్రకటించారన్నారు. వర్గీకరణ పై శాస్త్రీయబద్ధంగా జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ వేసి ఫిబ్రవరి 4న ఆమోదం చేశారు. దానిని చట్టం చేయాలి చట్టం చేస్తే వర్గీకరణ ఉద్యమం పరిసమాప్తమవుతుంది. అయితే తనకు ఇక పని ఉండదని, తన పని ముగిసిపోతుందని, తన కార్యకర్తలకు పనికి ఆహార పథకం ఉండదని ఆ బాధలో కృష్ణ మాదిగ తిరుగుతున్నాడన్నారు. పాము తన పిల్లలను తానే తిన్నట్టు ప్రారంభించిన ఉద్యమానికి తానే అడ్డుపడుతూ వర్గీకరణ ఉద్యమానికి నేడు విలన్ గా కృష్ణ మాదిగ నిలిచాడు. జీవితాంతం వర్గీకరణ ఉద్యమం సాగాలని జాతిని, అంబేద్కర్ వాదాన్ని అగ్రకులాలకు, మనువాదకు తాకట్టుపెట్టే కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ఎమ్మార్పీఎస్



వర్గీకరణ ఏడు శాతం అయితే మాదిగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చింది తొమ్మిది శాతం ఇచ్చాడన్నారు. కృష్ణ మాదిగ ముఖ్యమంత్రిని కలిసేటప్పుడు మాదిగ మేధావులు కళాకారులను ఎందుకు తీసుకు పోలేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓట్లు వేయమని చెప్పిన నీవు బిజెపి మాదిగలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. పార్లమెంట్లో చట్టం ఎందుకు చేయలేదో చెప్పాలని విమర్శించారు. నేడు మాలలతో కలిసి కూడా వర్గీకరణను ఆపే కుట్ర మందకృష్ణ మాదిగ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని కృష్ణ మాదిగ కుట్ర పూరిత ఉద్యమాన్ని నమ్మొద్దని హితవు పలికారు. వచ్చే అసెంబ్లీలో వర్గీకరణను చట్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి : వర్గీకరణ ఉద్యమం ముగిసింది. మాదిగ జాతిని రాజ్యాధికారం వైపు నడిపించేందుకు మందకృష్ణ మాదిగ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశామని ఇకనైనా మాదిగ జాతి మేలు కోసం ఇతర సంఘాలను కలుపుకొని రాజ్యాధికారం వైపు ఉద్యమాన్ని నడిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, బహుజన నాయకులు నకరికంటి సంజీవరావు, కొరకొప్పు రామారావు, రాయల రాంబాబు, మోదుగు జోగారావు, వీరస్వామి, విజయ్, మురళి, భుజంగరావు, నాగరాజు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి క్వింటాకు రూ 25 వేల మద్దతు ధర ఇవ్వాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి,కింటాకు రూ 25 వేల మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి అని డిమాండ్స్ సాధన కోసం ఐక్య రైతు ఉద్యమం నిర్వహించాలని శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన రైతు సంఘాల ప్రతినిధులు సంయుక్త సమావేశం తీర్మానించింది. తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం, బిఆర్ఎస్ అనుబంధ రైతు సంఘం ప్రతినిధులు సంయుక్త సమావేశం మాది నేని రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండ పాటి రమేష్, అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి అవుల వెంకటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, బిఆర్ఎస్ రైతు సంఘం జిల్లా నాయకులు మంకెన రమేష్ మాట్లాడుతూ మిర్చి ధర రూ 25 వేల రూపాయలు నుంచి రూ 13 వేల రూపాయలుకి పడిపోయి మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటా కు రూ 25 వేల మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. మిర్చి సాగు రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని కోరారు.రైతు సంఘాల ప్రతినిధులు సంయుక్త సమావేశం ఫిబ్రవరి 22 నుంచి 26 వరకు జిల్లా లో ఉన్న పార్లమెంటు సభ్యులు,



మంత్రులకు, శాసన సభ్యులు,శాసన మండలి సభ్యులకు ,ప్రజా ప్రతినిధులు కు వినతి పత్రాలు అందజేయడం, గ్రామాల్లో విస్తృత ప్రచారం, నిర్వహించి, మిర్చి బోర్డు ఏర్పాటు, మద్దతు ధర ప్రభుత్వ కొనుగోలు డిమాండ్ సాధన కోసం మార్చి 3 కలెక్టరేట్ ఎదుట రైతులు భారీ ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, బొంతు సమత, రైతు కూలీ సంఘం నాయకులు ఎస్ కె ఖాసిం, బిఆర్ఎస్ రైతు సంఘం జిల్లా నాయకులు చుంచు విజయ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు కంపాసటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# మిర్చి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం.

**తక్షణమే మీర్చీకీ కానీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం కల్పించాలి.**

**యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్.**



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి :**

మిర్చి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించడంలో బిజేపి కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని తక్షణమే మీర్చీకీ కానీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం కల్పించాలనీ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని మిర్చి రైతులను ఆదుకోవాలని, బిజేపి కేంద్ర ప్రభుత్వం విదేశీ విక్రయాలపై నియంత్రణ విధించడంతో ట్రాన్స్పోర్ట్ లేక మీర్చీ ధరలు తగ్గాయని, విదేశాల్లో ట్రాన్స్పోర్ట్ ను పెంచి మిర్చి రైతులను ఆదుకోవాలని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆంధ్రప్రదేశ్ రైతులకే ప్రత్యేక ప్రతిపాదనలు పంపడం సరికాదని తెలంగాణ మిర్చి రైతులను కుడా కేంద్ర ప్రభుత్వం కల్పించే మద్దతు ధర ప్రతిపాదనలు వర్తింపజేయాలనీ డిమాండ్ చేశారు.

# సరిగా లేని చేతి రాత మంచి చదువునివ్వలేదు.

**సత్తుపల్లి ఎమ్ వి ఐ శ్రీనివాసరావు.**

**సత్తుపల్లి ఫిబ్రవరి21 ప్రజా జ్యోతి.**

అందమైన చేతిరాతతో అందరి మన్ననలు లభిస్తాయి అని,మంచిగా లేని చేతిరాత మంచి చదువును ఇవ్వలేదని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు అన్నారు. ఉభయతెలుగు రాష్ట్రాలలో చేతిరాత మెరుగుదలకు శిక్షణ ఇస్తున్న విస్సంపల్లి రమేష్ ఆధ్వర్యంలో స్థానికవిశ్వశాంతి విద్యాలయంలో గత 12 రోజులుగా చేతిరాత మెరుగుదలకు మెలుకువలు నేర్పుతున్నారు.శుక్రవారం విశ్వశాంతి లో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగారమేష్ ను జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతిరాతను మెరుగుపరుచుకోవడం ద్వారా పరీక్షల్లో మార్కులు పెరగడంతో పాటు జ్ఞాపక శక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెరుగుతుందని పేర్కొన్నారు. ఒత్తిడి నుంచి విముక్తి కలుగుతుందన్నారు. చేతిరాత నిపుణులు రమేష్ మాట్లాడుతూ అక్షరాలు అందంగా రాయగలిగితే అందరి మన్ననలు పొందవచ్చని సూచించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు అధిక మార్కులు పొందవచ్చు అని తెలిపారు. చేతిరాత మెరుగుదలకు మెలకువలు వివరించారు. కొన్ని ముఖ్యమైన అక్షరాలు ప్రాక్టీస్ చేస్తే మిగిలినవి సులభతరం అవుతాయని సూచించారు. ఈకార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో ఘనంగా జరిగిన విజ్ఞానదర్శిని సైన్స్ దినోత్సవ సంబరాలు.

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక మంచికంటి భవన్ లో ఖమ్మం లో పాఠశాలల స్థాయిలో సైన్స్ డేను పురస్కరించుకుని విజ్ఞానదర్శిని ఆధ్వర్యంలో కవితారచన, కథారచన, వ్యాసరచన, పాటలు, సైంటిస్టుల వేషధారణ, చిత్ర లేఖనం వంటి అంశాలలో పాఠశాల స్థాయిలో పట్టణంలో ఉన్న అన్ని పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులును అందించారు. ఈ సందర్భంగా విజ్ఞానదర్శిని అధ్యక్షులు రమేష్ విద్యార్థులను ఉద్దేశించి సైన్సు యొక్క ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో విజేతలకు ఖమ్మం శ్రీ జయవిలాసిని డెవలపర్స్ నుండి కుంచపు రాంబాబు, సైదులు సంయుక్తంగా విద్యార్థులకు



బహుమతులను వితరణ చేసి అందించారు. కార్యక్రమంలో విజ్ఞానదర్శిని ఖమ్మం అధ్యక్షులు వేదన, కార్యదర్శి నాగరాజు దంతెనపల్లి, ఉపాధ్యక్షులు ప్రీతమ్, హుస్సేన్, ప్రజా సాంస్కృతిక సంఘం పారుపల్లి ఝాన్సీ, బోడేపూడి



విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు నున్నా నాగేశ్వరరావు పాల్గొని విజయవంతం చేశారు.

## లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం..



**తల్లాడ, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్):**
లారీ ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం పాలైన విషాదకర సంఘటన శుక్రవారం తల్లాడ మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల వెంకటరెడ్డి (55) తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామంలో గ్యాస్ బండను తీసుకెళ్ళేందుకు టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై వచ్చాడు. ఈ నేపథ్యంలో పాయపూరు నుండి గ్యాస్ బండను ద్విచక్ర వాహనంపై తీసుకొని కల్లూరు వైపు వెళుతుండగా రంగం బంజర గ్రామం వద్ద తల్లాడ నుండి వెనకవైపు నుంచి వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో వెంకటరెడ్డి శరీర భాగాలు చెల్లాచెదురయ్యాయి. మృతదేహాన్ని లారీ ఈడ్చుకొని పోవడంతో విషాదకర పరిస్థితి నెలకొంది. తల్లాడ ఎస్సై కొండలరావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మంకు తరలించారు. తల్లాడ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన తుమ్మలపల్లి రమేష్..



**తల్లాడ, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన రెంటపల్లి మరియన్న మనవళ్లు అన్నప్రశన్న వేడుక శుక్రవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుగ్గినేని గోపయ్య, మల్లిడి వెంకటేశ్వర్లు, రెంటపల్లి ఏసోబు, స్థానికులు పాల్గొన్నారు.

## కొక్కిరేణిలో వినాయక విగ్రహ పునః ప్రతిష్ఠ

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి :**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో వినాయక పునః విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గణపతి నామస్మరణ మధ్య ఘనంగా చేపట్టారు. గ్రామ పురోహితులు విశేష పూజలు చేసి హెూమాలు, మంత్రోచ్ఛరణతో విగ్రహ ప్రతిష్ఠ చేశారు. గ్రామంలోని పెద్దలు గంట కృష్ణ నిర్మల దంపతులు, కొత్త బాలాజీ రావ్, ఉషా దంపతులు, ఆకుల శ్రీను రాజ్యం దంపతులు, ఆకుల మధు,మానస దంపతులు పీటల మీద కూర్చొని హెూమా కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం కొక్కిరేణి గ్రామానికి చెందిన శ్రీకృష్ణ కోలాట బృందం, భజన కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు, గ్రామంలోని మహిళలు భక్తులుపెద్ద ఎత్తున పాల్గొని నీటి బిందెలతో వినాయక అభిషేకం చేసి మనసులోని కోరికలు చెప్పుకున్నారు, మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల ద్వారా కష్టాలు తీరవు, కష్ట జీవుల రాజ్యం రావాల్సిందే

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్
### అధ్యయనం ఆచరణ రెండు కమ్యూనిస్టులకు ఉండాలి
### సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను




**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి :**
సంక్షేమ పథకాలు ద్వారా పేదల కష్టాలు తీరవని, కష్టజీవులు రాజ్యం వస్తేనే పేదల కష్టాలు తీరుతాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు తిరుమలాయపాలెం స్థానిక గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21న రెడ్ బుక్కు డే సందర్భంగా సామూహిక అధ్యయనాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జాతీయ మహాసభల ముసాయిదాను మండల కమిటీ సభ్యుల చేత చదివించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ రెడ్ బుక్ డేని ఫిబ్రవరి 21న నిర్వహిస్తున్నారని, ఒక్క మనదేశంలో కాక ఇతర దేశాల్లో కూడా ఈ రెడ్బుక్ డే సందర్భంగా పుస్తక పఠనం చేస్తున్నారని గుర్తు చేశారు. 1848 ఫిబ్రవరి 21న మార్క్స్ ఎంగిల్స్ రాసిన కమ్యూనిస్టు మేనిఫెస్టో విడుదలైందని, ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 21న రెడ్ బుక్ డే ని నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జాతీయ మహాసభలు ముసాయిదాను సామూహికపఠనం చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సంవత్సరం ఏప్రిల్ లో సిపిఎం జాతీయ మహాసభలు మధురై లో జరుగుతున్నట్లు ఆయన తెలియ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ కమ్యూనిస్టులకు అధ్యయనం చాలా కీలకమని, అధ్యయనం లేకుండా ఆచరణ లేదని ఆయన అన్నారు. అందుకే పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి 15 రోజులకు ఒకసారి స్టడీ సర్కిల్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దాసరి మహేందర్, బింగి రమేష్, తుళ్లూరు నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకన్న, దిండు మంగపతి, సైదులు, మట్టా సుధాకర్, కోడి లింగయ్య, పల్లి రమేష్, వర్షపొంగు వీరన్న, వాసయ్య, శ్రీనివాస్ రెడ్డి, షేక్ పట్టే మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మీ స్పందనకు 'అభి'వందనం...!

### కుమ్మరుల సమస్య పట్ల కార్పొరేషన్ కమిషనర్ కు వినతి
### సానుకూలంగా స్పందించిన అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
కుమ్మరుల సమస్య పట్ల ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సానుకూలంగా స్పందించారు. కొన్నేళ్లుగా ఇల్లందు క్రాస్ రోడ్డులో కుండలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్న తమను ట్రాఫిక్ కు విఘాతం కలుగుతుందనే పేరుతో గత పదిరోజుల క్రితం టీడీపీ ఆఫీసు సమీపంలోని వెజ్ అండ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ కి తరలించారని కానీ అక్కడ వ్యాపారం సరిగ్గా సాగటం లేదని, ఇదే జీవనంగా బతుకుతున్న తమను ఆదుకోవాలని కోరుతూ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ తరుపున పద్మశ్రీ వనజీవి రామయ్య ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా స్పందించిన కమిషనర్ పటేల్ స్టేడియంకు అనుకుని ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న రైతు మార్కెట్ దగ్గర స్థలంలో కుండలు అమ్ముకోడానికి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అక్కడ వారి వ్యాపారం నిర్వహించుకోవచ్చని సూచించారు. దీంతో కుమ్మరులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సమస్యకు వెంటనే పరిష్కారం చూపిన కమిషనర్ కు 'అభి'వందనం తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బాధ్యులు తిగుళ్ల వెంకటరమణ, కానుగుల రాధాకృష్ణ, నాంపల్లి పాపారావు, ఖమ్మంపాటి రమేష్, కోళ్లూరి పరుశురాములు, దరిపల్లి కిరణ్, చేతరాజుపల్లి చంద్రశేఖర్, కొత్తపల్లి సరవయ్య, ప్రకాశ్ నగర్ కు చెందిన కుమ్మరులు పాల్గొన్నారు.



# మండలంలో రెడ్‌బుక్ డే నిర్వహణ.

**కూసుమంచి ఫిబ్రవరి21 ప్రజా జ్యోతి**
సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూప్రపంచ కార్మికులారా ఏకం కావాలి అని చెప్పేసి పిలుపునిచ్చినటువంటి కార్ల్ మార్క్స్ 1848 సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచం మానవాళికి కమ్యూనిస్టు మేనిఫెస్టోని అందించిన రోజు, అందుకే మేనిఫెస్టో వచ్చిన కొన్ని సంవత్సరాలకి 16 దేశాలలో రాజ్యాధికారాన్ని సాధించిందని, ఆ మేనిఫెస్టో క్రిస్టియన్ బైబిల్ కన్నా, ఎక్కువ ప్రతులు ప్రజలు చదువు చదవగలిగారు కాబట్టి ఫిబ్రవరి 21 న ఈ రెడ్బుక్ డే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 21 ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు మానిఫెస్టోని మార్క్సిజన్ విస్తృత ప్రచారంలోకి తీసుకురావడానికి భారతదేశంలో లెఫ్ట్ వరల్డ్ ఈ సంస్థ ఈ యొక్క రెడ్ బుక్ డే ని డే ని ఏర్పాటు చేసింది 2016 ఫిబ్రవరి 16న మహారాష్ట్రలో హిందూ మతోన్మాదులు గోవింద్ పన్సారి ని పట్టపగలు నడిరోడ్డు మీద కాల్చి చంపారని,లెఫ్ట్ వరల్డ్ బుక్ సంస్థ మార్క్సిజం మీద కేంద్ర ప్రభుత్వం బిజెపి చేస్తున్నటువంటి దాడికి నిరసనగా ఈ యొక్క లెఫ్ట్ ఓరియంటేషన్ ని మార్క్సిజన్ విస్తృతంగా ప్రచారం చేయాలని దాని కోసం ఒక ప్రత్యేకమైన రోజుని ఏర్పాటు చేయాలని రెడ్ బుక్ డే ని ఫిబ్రవరి 21న నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 9 దేశాలు రెడ్ బుక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి గుర్తుచేశారు. తమిళనాడులోని ఒక రచయిత లక్ష కమ్యూనిస్టు మేనిఫెస్టో పుస్తకాలని సీతారాం ఏచూరి చేతుల మీదుగా లక్షా కాఫీలను పంచడం జరిగిందని. అలాగే తమిళనాడులో సిపిఎం ఆధ్వర్యంలో మొట్టమొదట మేడే చేసిన ప్రాంతమైన మెరీనా బీచ్ లో పదివేల మందితో కమ్యూనిస్టు మేనిఫెస్టోని చదివించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, షేక్ బషీరుద్దీన్,డివిజన్ నాయకులు యడవల్లి రమణారెడ్డి,బిక్కసాని గంగాధర్,శీలం గురుమూర్తి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కర్ణ బాబు,తాళ్ళూరి వెంకటేశ్వరరావు,మూడు గన్యనాయక్, మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

